# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :గురువారం 05 జూన్ 2025

DIGITAL EDITION


# పాడి రైతులకు ఇక పండగే

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలోని పాడి రైతులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. ఇందిరా డెయిరీ పథకం కింద ప్రతి లబ్ధిదారుడికి రెండు గేదెలు ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈక్రమంలో మంగళవారం మధిర క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఈ పథకం అమలు తీరుపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి కీలక ప్రకటన చేశారు. ఇందిరా డెయిరీ పథకంలో భాగంగా లబ్ధిదారుడైన ప్రతి పాడి రైతుకు రెండు గేదెలు అందజేయాలని అధికారులకు సూచించారు.



ఇందుకోసం లబ్ధిదారులు.. ఎలాంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అలానే ఇందిరా డెయిరీ పథకం వర్తించాలంటే.. భూమి ఉండాలన్న నిబంధన ఏదీ లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అంతేకాక, గేదెలు లేని వారికి ఇందిరా డెయిరీ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ పథకం ప్రధాన ఉద్దేశం.. పాడి రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే కాక.. వారి జీవనోపాధిని మెరుగుపరచడం అన్నారు. ఇందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని భట్టి తెలిపారు.



# రైతుపై దాడి చేసిన ఏఎస్ఐ సస్పెండ్

ప్రజా గొంతుక డెస్క్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ గ్రామంలో వృద్ధ రైతు పట్ల దురుసుగా ప్రవర్తించిన ఏఎస్ఐను సస్పెండ్ చేశారు ఉన్నతాధికారులు.సమస్య చెప్పుకునేందుకు ఎమ్మార్వో ఆఫీసుకు వచ్చిన వృద్ధ రైతును కనికరం లేకుండా దౌర్జన్యంగా ఎమ్మార్వో ఆఫీసు నుండి ఈడ్చుకెళ్లాడు ఏఎస్ఐ. అక్కడున్నవారంతా దీనిని ఫోన్ లో రికార్డు చేయగా అది కాస్త వైరల్ గా మారింది. దీనిపైఉన్నాతాధికారులు వెంటనే రియాక్ట్ అయ్యారు. రైతుతో దురుసుగా ప్రవర్తించిన ఏఎస్ఐ రాంచందర్ను సస్పెండ్ చేస్తున్నట్లు ఎస్పీ జానకీ ఉత్తర్వులు జారీ చేసింది.

# కోడెల మరణం తెలంగాణ రాష్ట్రానికి అరిష్టం



ప్రజా గొంతుక డెస్క్ వేములవాడ రాజన్న దేవాలయంలో కోడెల మరణం తెలంగాణ రాష్ట్రానికి అరిష్టం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు.వారం రోజుల్లో భక్తులు సమర్పించిన కోడెలు మరణించడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయి. రోజూ కోడెలు చనిపోతున్నా కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేకపోగా, కనీస స్పందన కూడా లేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం కోడెలకు గడ్డిపెట్టే పరిస్థితి లేదా? ఎందుకు ఇంత నిర్లక్ష్యం. కలెక్టర్, అధికారులు, దేవాదాయ శాఖ, పశుసంవర్ధక శాఖ ఏం చేస్తున్నట్టు? అని హరీశ్‌రావు నిలదీశారు.దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ దేవస్థాన పరిస్థితి ఇలా ఉంటే ఎలా? కోడెలను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకాకపోతే చెప్పండి. బీఆర్ఎస్ పార్టీకి కోడెల సంరక్షణ బాధ్యత అప్పగించండి. మీకు ప్రజలు అంటే లెక్కలేదు. దేవుళ్ళంటే లెక్కలేదు అని కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్ రావు మండిపడ్డారు.



# ప్రజలకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు

ప్రజా గొంతుక డెస్క్ ఏడాది పాలనలో ఏమీ చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను వెన్నుపోటు పొడుస్తోందని మాజీ మంత్రి విడదల రజిని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వంను వదిలి పెట్టమని, జనాలకు వైసీపీ పార్టీ అండగా ఉందన్నారు.చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ముందు ఎన్నో మోసపూరిత హామీలు ఇచ్చారని.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం పలు పథకాలను తుంగలో తొక్కిందని మాజీ మంత్రి విడదల రజిని పేరొన్నారు.'వెన్నుపోటు దినం' కార్యక్రమంలో వైసీపీ నాయకురాలు విడదల రజిని మాట్లాడుతూ%/% 'వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వృద్ధులు, వితంతువులకు గ్రామాల్లో ఇచ్చే పెన్షన్లను నిలిపివేశారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ఎగ్ బిర్యానీ

ప్రజా గొంతుక డెస్క్ చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న విద్యను, ఆరోగ్య భద్రతను మెరుగుపరుచుకునే లక్ష్యంతో మనమంతా పనిచేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.అంగన్వాడీల్లో చిన్నారులకు అందిస్తున్న ఆహారపదార్థాలను మరింత రుచికరంగా మారుస్తామని వారంలో ఒకటి రెండు సార్లు ఎగ్ బిర్యానీ వడ్డించేలా మెనూ మార్చబోతున్నట్లు చెప్పారు.





# చంద్రబాబును అడ్డుకునే ధైర్యం ఉందా..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల, కాంట్రాక్టర్ల కోసమే పని చేస్తోందని కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ కు నోటీసులు ఇచ్చిన కమిషన్ ఈ ప్రాజెక్టు కోసం 90 శాతం పంప్ హౌస్ లు కట్టిన మెఘా కృష్ణారెడ్డికి ఎందుకు నోటీసులు ఇవ్వలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు.తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద నిర్వహించిన మహాధర్నాలో మాట్లాడిన కవిత.. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలేనా అని ప్రశ్నించారు. నీళ్లిచ్చిన కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం అంటే ఇది నిజంగా సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులారా కబర్దార్ అని హెచ్చరించారు.గోదావరి నుంచి 200 టీఎంసీల నీళ్లను బనకచర్ల ప్రాజెక్టుకు ఎత్తుకుపోతానని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కాలర్ ఎగరేసి చెబుతుంటే దీన్ని అడ్డుకునేలా లేఖ రాయడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఎందుకు ధైర్యం రావడం లేదని ప్రశ్నించారు. అఫెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టమని ఎందుకు అడగడం లేదన్నారు. బనకచర్లను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.





# ఎల్ ఓ సి అందజేత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 4 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం,రత్నాపూర్ గ్రామానికి చెందిన బొగ్గుల యశోద అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో నిమ్స్ ఆసుపత్రిలో పై చికిత్స కోసం 2,50,000 రూపాయల ఎల్. ఓ.సీ నీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి.ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు హరీష్ వర్ధన్, శివంపేట మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఇసుగారి అరుణ్ కుమార్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బలిగేరా గ్రామంలో మిషన్ భగీరథ నీరు రావడంలేదు..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 4( ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని బలిగెర గ్రామంలో మిషన్ భగీరథ నీరు రావడంలేదు అలాగే గ్రామ ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి నానాక అవస్థలు పడుతూ వాటర్ తెచ్చుకుం టున్నారు. అయితే దీనికి సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి నీటి సమస్య తీర్చాలని గ్రామ ప్రజలు అలాగే బలిగెర మోజేష్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం గట్టు మండల అధ్యక్షులు కోరారు.







# ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ తెలంగాణ ఛైర్ పర్సన్ గా నియమితులైన

మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే. అరుణమ్మ, జోగులాంబ గద్వాల జిల్లా ఈవెంట్ హాల్లో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సలేటివ్ కమిటీ తెలంగాణ చైర్ పర్సన్ గా నియమితులైన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీ.కే.అరుణమ్మ కి శాలువా తో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు, మరియు జిల్లా నాయకులు, అన్ని మండల నాయకులు మరియు ప్రైవేటు ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, అన్ని సంఘాల యూనియన్ నాయకులు, తదితరులు ఉన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 4 (ప్రజా గొంతుక):



# రెండవ రోజు శ్రీ గురు పీఠంలో కొనసాగుతున్న పూజా కార్యక్రమాలు.

రెండవ రోజు వేదమంత్రాలతో వేద పండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 4 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం గూడూరు గ్రామంలో శ్రీ గురు పీఠం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు గురువారం రోజున గవ్య%శీ%త పూజలు, మర్జనలు, వాస్తు పూజ,వాస్తు హెూమం, వాస్తుబలి పర్యగ్ని నికరణ, గ్రామ ప్రదక్షిణ, లక్షగోదరణ, జలధివాసం, క్షీరధి వాసం, నీరాజనా, మంత్రపుష్పం, ధ్యాన దివాసం, శాంతి కుంభ స్థాపనలు, లక్షార్చన, మంటార్చన, మూర్తి హెూమ, శాంతిహెూమా, దిశ హెూమ, అంగ ప్రతిష్ట హెూమం, పుష్పాదివాసం వస్త్రాదివాసం, ఫలాదివాసం, హారతి మంత్రపుష్పం, మొదలగు విశేషమైన పూజా కార్యక్రమాలని వేద పండితులు శ్రీ పుల్లేటి కుర్తి గణపతి శర్మ, శ్రీ శాస్తుల వామన్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, మరియు స్థానిక నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వంటేరు ప్రతాపరెడ్డి, ఉమ్మనగారి దేవేందర్ రెడ్డి, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్,జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్,గారిని శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ట్రస్ట్ చైర్మన్ పెద్దగౌని జిన్నారం శివకుమార్ గౌడ్, మరియు ట్రస్ట్ సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజా రమణా గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్,మండల మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, సంతోష్ రెడ్డి, నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి,గూడూరు గ్రామ మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, గూడూరు గ్రామ ప్రజలు, మండల పరిసర ప్రాంతాల భక్తులు,ప్రజలు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ,నాయకులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య ను అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం...

-అక్రమ అరెస్టులతో ప్రజా పాలన చేయలేరు,-బి ఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 4 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఈథనాల్ ఫ్యాక్టరీ రద్దు కోసం ఆయా గ్రామాల ప్రజలు శాంతియుతంగా తలపెట్టిన సందర్భంగాఈ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతు తెలుపుతారనే ఉద్దేశం తో అక్రమంగా ముందస్తుగా ఉదయం ఆరు గంటలకి గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య నివాసం కు వచ్చి అరెస్ట్ చేసి గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించిన టౌన్ పోలీసులు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ దుర్మార్గంగా అక్రమంగా ప్రతి సమస్య విషయం లో అరెస్టు చేసి తీసుకొచ్చి మా స్వేచ్ఛకు భంగం కలిగించడంను తీవ్రంగా ఖండిస్తున్నాము.ప్రజాస్వామ్యంలో సమస్యల మీద మాట్లాడే హక్కు మద్దతు తెలిపే హక్కు రాజ్యాంగ హక్కు. అటువంటి హక్కులను ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కాలరాయడం దుర్మార్గం.పరిపాలన చేయడం చేతకాక అరెస్టులతో కాలం గడపడం ఈ రేవంత్ రెడ్డికి చెల్లుబాటు.ఈరోజు రాష్ట్రంలో పరిపాలన గాలికి వదిలేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజా సమస్యలను తీర్చడంలో ఘోరంగా విఫలమైనటువంటి చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.ఖబర్దార్ రేవంత్ రెడ్డి మీ అరెస్టులతో మా గొంతును నొక్కలేరు మీరు ఎంత నొక్కితే అంత పైకి లేసి ప్రజల కోసం నిరంతరం కొట్లాడుతాం అని అన్నారు.

# ఏమైపోతున్నాయి ప్రజా ప్రభుత్వాలు ఎక్కడున్నారు పాలక వర్గాలు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 4 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని రాజోలి మండలం పెద్ద ధన్వాడ లో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ గురించి శాంతియు తంగా నిరసన చేస్తున్న ఆడవారిపై ఫ్యాక్టరీ ప్రైవేటు గుండాలు ప్రైవేటు సెక్యూరిటీ దాడి చేశారు. గాయపడిన మరియమ్మ భర్త తిమ్మోతి గారు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించడం జరిగింది.





గద్వాల మండలంలోని కొత్త పల్లి గ్రామంలో ఇటీవల బైకు పై అదుపు తప్పి కిందపడి ఎడమ చేయి ప్యాక్చర్ అయిన వ్యక్తిని బిజెపి కార్యకర్త జగదీశ్వర్ రెడ్డి ని పరామర్శించిన బిజెపి యువ నాయకు రాలు డీకే స్నిగ్దా రెడ్డి అలాగేఈ కార్యక్ర మంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాం జనేయులు, మండల అధ్యక్షుడు శ్రీనివా సులు, బిజెపి నాయకులు బాలే శ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి ,అశోక్ రెడ్డి, రాజు యాదవ్,పరుష తదితరులు ఉన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 4 (ప్రజా గొంతుక):



# సులభ్ కార్మికుల సమస్యల పై సాలెం రాజు కు వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి సులబ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కొత్తగూడెం ఏరియా జిఎం కు వినతి పత్రం అందించిన ఐ.ఎఫ్ టి.యు సింగరేణి పరిధిలో పనిచేస్తున్న సులభ్ కార్మికుల సమస్య పరిష్కరించాలని,పెండింగ్లో ఉన్న వారి వేతనాలు ఇవ్వాలని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,ఈఎస్ఐ,ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని,బోనస్ ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని,కార్మికులకు పని దగ్గర కావలసిన సౌకర్యాలను కల్పించాలని, సంవత్సరానికి రెండు జతలు బట్టలు గ్లౌజులు,మాస్కులు ఇవ్వాలని,ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ఇవ్వాలని కోరుతూ కొత్తగూడెం ఏరియా జిఎం సాలెం రాజుకి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎస్ఎస్సిడబ్ల్యూ - ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వర్ రావు,రాష్ట్ర నాయకులు ఎన్ సంజీవ్,కార్మికులు.వెంకన్న,వాసుకి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# జనం గుండె చప్పుడుజనతాట్రస్ట్రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధం అయిన కుటుంబానికి అండగా నిలిచి , ఆ ఇంటి పై కప్పుకు సరిపడు రేకులు,పర్దాలు మరియు ఆర్థిక సహాయం అందించిన జనత ట్రస్ట్ బృందండా,, రాణా ప్రతాప్ రెడ్డి రవీందర్ రజనీకాంత్ మాధవ్ విజయ్ యశ్వంత్ రాజేష్ రాజేష్ ,శ్రీరామ్ కిరణ్ రంజిత్ సతీష్ రెడ్డి మహేందర్ ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం సార సరిత - సాంబయ్యగార్ల గుడిసె ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధం అవ్వడంతో ఆ ఇంటినీ మళ్ళీ నిర్మించుటకు వారి దగ్గర ఆర్థిక స్థోమతలేక దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న విషయం ఆ గ్రామ యువకులు డాఎం గోగుల రాణాప్రతాప్ రెడ్డికి తెలియజేయగా వెంటనే స్పందించి వారు మరియు వారి జనతా ట్రస్ట్ మిత్ర బృందంతో కలిసి ఆ ఇంటి నిర్మాణానికి సరిపడు రేకులు,పర్దాలు మరియు 5000/-రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు...ఈ కార్యక్రమంలో రాధారపు అశోక్ ,గోలి అరవింద్ ,గూడూరు సందీప్ ,ఈసం లక్ష్మీనారాయణ , అచ్చ దయాకర్ కొంకిస విఘ్నేష్ ,జూలూరి మనీష్ ,బానోత్ రమేష్ ,సామల ప్రవీణ్ ,అన్వేష్ గారు,కలీల్ మరియు తదితరులు పాల్గొన్నారు...



# విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ నిర్వహించిన " ప్రజా సమస్యలపై బి జె పి భరోసా " కార్యక్రమం లో భాగంగా శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి గారికి సంక్షోభంలో ఉన్న విద్యా వ్యవస్థను మరియు రాష్ట్రంలో దిగజారిన విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి తగు చర్యలు తీసుకోవాలని మెమోరండం అందజేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో 2024 - 25 లో 6-14 సంవత్సరాల వయసుగల మొత్తం 62,05,041 మంది పిల్లలలో దాదాపు 25,10,527 (40.46%) మంది ప్రభుత్వ పాఠశాలల్లో ఉండగా ప్రైవేట్ పాఠశాలలో 36, 94,514 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల నిర్వహణపై చట్టబద్ధ నియంత్రణ అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణ విద్యాశాఖ మరియు ఎస్సిఈఎన్టి సంయుక్తంగా మూడవ తరగతి విద్యార్థులకు చేసిన అసిస్మేంట్ నివేదికలో కేవలం 12% మంది పిల్లలు మాత్రమే రాయడం, చదవడం చేయగలుగుతున్నారని 15% మంది పిల్లలు మాత్రమే సంఖ్యలను గుర్తిస్తున్నారని ఈ నివేదిక తెలియజేస్తుంది. జిల్లాల వారీగా చూసినట్లయితే ఇంకా కొన్ని జిల్లాలు రాష్ట్ర సగటు కంటే చాలా వెనుకబడి ఉన్నారు.అలాగే నేషనల్ అచీవ్మెంట్ సర్వే (ఎన్ఏఎస్) 2021 నివేదిక ప్రకారం 8 వ తరగతి విద్యార్థులు తెలుగులో 48% మరియు గణితంలో 32% మంది విద్యార్థులే తరగతికి తగ్గ సామర్థ్యాలు ఉన్నాయని తెలిసింది. ఎస్సి,ఎస్టీ మరియు బిసి వర్గాల విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు ఇంకా ఆందోళన చెందే విధంగా ఉన్నాయి. కావున ఈ విద్యా సంక్షోభ పరిస్థితిని విద్యా ఎమర్జెన్సీగా పరిగణించాలి. ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు చేపట్టాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక మరియు తల్లుల సంఘం అధ్వర్యంలో మేమొరండము అందచెయడం జరిగింది ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ జి .వేణుగోపాల్,కో కన్వీనర్ పెండం లక్ష్మిన్,జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ తల్లుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ దశరథ లక్ష్మి మెదలగు వారు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని దామెర గ్రామంలో సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలం, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ18 నెలల ప్రజా పాలనలో బాగంగా నియోజవర్గంలో ఇంత మంది పేదలకు ఇళ్ల నిర్మాణ పత్రాలు పంచడం సంతోషం.గత కాంగ్రెస్ హయాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లే తప్ప పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ లో ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని అన్నారు.నియోజక వర్గానికి 10 వేల ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది.ఇంకా ఎంతో మంది పేదలు ఇండ్లు లేక బాధపడుతున్నారు.ఎవరు అధైర్యపడొద్దు ప్రతి పేదవారికి ఇల్లు ఇప్పించే బాధ్యత నాది. గత ప్రభుత్వం లో దళిత బంధు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వారి పార్టీ వాళ్ళకే ఇచ్చింది,కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ, పార్టీలకతీకంగా పథకాలు అమలు చేస్తున్నాం.పైరవి కారులకు, అనర్హులకు ప్రభుత్వ పథకాలు అందినట్లయితే క్యాన్సిల్ చేసి మరి పేదవాళ్లకు అందేలా చేస్తా.ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇండ్ల కు సరిపోవు.ప్రభుత్వం దృష్టికి జిల్లా కలెక్టర్లు తీసుకు పోవాలి.సిమెంట్,ఐరన్ ధరలను అధికంగా దళారులు పెంచారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ రేట్లకు ఇప్పిస్తా.మునుగోడు నుండి అధిక మెజార్టీతో గెలిపించిన మీ అందరికీ ఇల్లు కట్టించి మీ ఋణం తీర్చుకుంటానని అన్నారు.దేశంలో ఇంతమంది కి ఇండ్లు ఇచ్చే పథకం ఏ ప్రభుత్వం తేలేదని ఒక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ ఛైర్మెన్ ఆకుల ఇంద్రసేన ప్రభాకర్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, నారాయణపురం మండల,చౌటుప్పల్ మండల అధికారులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా 'బడిబాట బడి ఈడు పిల్లలను బడిలో చేర్చడమే లక్ష్యం

## జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 560, ప్రాథమికోన్నత పాఠశాలలు 125, ఉన్నత పాఠశాలలు 131, ఎయిడెడ్ పాఠశాలలు 14 డీఈఓ రమేష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-




బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లుగానే ఈ విద్యా సంవత్సరం పాఠశాల ప్రారంభానికి ముందు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. ఈ నెల 6 నుంచి 19 వరకు బడిబాట నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ అయ్యాయని అందుకని గుణంగా జిల్లాలో ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా బడి ఈడు పిల్లలను పాఠశాలలో ఉండేలా చేయడం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించడం, మన బడిలో ప్రజలను భాగస్వాములను చేయడం వంటివి చేయాలని డిఇఓ సూచించారు. నాణ్యమైన విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా వారిని ప్రోత్సహించేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాల స్థాయిలో బడిబాట కార్యక్రమంలో రోజుకో కార్యక్రమం నిర్వహిస్తారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు సంఖ్యను పెంచడం, గుణాత్మక విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు విధిగా కృషి చేయాలని తెలిపారు.జిల్లాలో ఆరో తేదీ నుండి చేపట్టనున్న బడిబాటకు ఏర్పాట్లు పూర్తి పూర్తి చేశామని తెలిపారు. ఇదివరకే జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి అధికారులతో సన్నాహక సమావేశాలను ఏర్పాటు చేయడం పూర్తి అయిందని తెలిపారు.మండల స్థాయి,బుధవారం, జూన్ 5న పాఠశాల స్థాయి సన్నద్ధ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జూన్ 6న బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పాఠశాల స్థా యిలో ర్యాలీ నిర్వహించాలని సూచించారు. గ్రామస్తుల సహకారంతో బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని సమీప పాఠశాలలో చేర్పిస్తారు. 7న ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లలను గుర్తించి, వారి జాబితా తయారు చేయాలి. 7 నుండి 10వ తేదీ వరకు పాఠశాల పరిధిలోని పిల్లలను గుర్తించి వారు బడిలో చేరేలా చేయడం, అంగన్వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరాలు పైబడిన వారిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేయించాలి. గ్రామ విద్యా రిజిస్టర్లో ఈ సందర్భంగా మార్పులు చేయాలి. 5వ, 7వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఉన్నత తరగతుల్లో నమోదు చేయించాలి. గత సంవత్సరంలో తక్కువ నమోదు ఉన్న పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికతో తల్లిదండ్రులను కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ ఈ విద్యాసంవత్సరంలో నమోదు పెంచడానికి కృషి చేయాలి. బాల కార్మికులను గుర్తించి, వారిని చదువుకునేలా చేయాలి. పుస్తకాలు, ఏకరూప దుస్తులు సిద్ధంగా ఉంచుకోవాలి. 11న తరగతి గదులను శుభ్రం చేయడం, మంచినీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. 12న పాఠశాలల పున:ప్రారంభం సందర్భంగా పండుగ వాతావరణంలో బడి తెరిచి తల్లిదండ్రులను పిలిచి వారితో సమావేశం కావాలి. మంచి ఫలితాలు సాధించిన పూర్వ విద్యార్థులతో ఇతర విద్యార్థులను ప్రోత్సహించాలి. తేదీన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధులతో ప్రారంభించాలని, అదే రోజు విద్యార్థు లకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం లను అందించాలి13న విద్యార్థులందరినీ బడికి రప్పించడం, సామూహిక విద్యాభ్యాసం నిర్వహించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలి.16న ఎఫ్.ఎల్.ఎన్,ఎల్. ఈ.పి దినోత్సవం నిర్వహించాలి.17న ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల విలీన విద్య, బాలిక విద్యా దినోత్సవం నిర్వహించలి. 18న తరగతి గదుల డిజిటలీ కరణపై అవగాహన, మొక్కల పెంపకం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించాలి. 19న బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించాలని సూచించారు.నూతన విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్ని సకల సౌకర్యాలతో విద్యార్థుల భవితకు బాటలు వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేసవి సెలవుల తర్వాత ఈ నెల 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయని డీఈవో తెలిపారు. విద్యార్థికి ఉచిత విద్యతోపాటు వారిలోని నైపుణ్యాలను పెంచేందుకు అనేక రకాల కార్యక్రమాలు పాఠశాలలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం బడుల్ని తీర్చిదిద్దింది. విద్యార్థికి ఏకరూప దుస్తులు, 2 జతల యూనిఫాం, ఉచితంగా పాఠ్య, రాత పుస్తకాలను పాఠశాలలు తెరిచిన మొదటిరోజునే అందజేసేలా ఏర్పాట్లు చేశామని డిఈవో తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ టెక్నాలజీ, డిజిటల్ విద్య ,క్రీడాల తో పాటు అనేక రకాల కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్నామని అయన తెలిపారు.

# అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వివాహ వేడుకకు హాజరు


ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అమ్రాబాద్ మండలం మాధవానిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ రాష్ట్ర నాయకుడు కుందా మల్లికార్జున్ సోదరుడు కుంద ప్రశాంత్ వివాహ వేడుకలకు అచ్చంపేట ఎమ్మెల్యే, పిఎస్సి మెంబర్ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం అమ్రాబాద్లోని ఎం.కె గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దారా బాలరాజు చిత్రపటానికి నివాళులు అర్పించిన డా.కోట రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండలం ఆత్కూరు గ్రామంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు ఇటీవలే గుండెపోటుతో అకాల మరణం పొందగా వారి దశదినకర్మకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవిశెట్టి రంగారావు యన్నం కోటేశ్వరరావు లక్ష్మారెడ్డి పరిమి బెంజిమెన్ మహమ్మద్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన చీఫ్ ప్లానింగ్ అధికారి (ఇంచార్జ్) గా బాధ్యతలు చేపట్టిన ఎస్.యోగానంద్

జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి (ప్రజా గొంతుక)



బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన యోగానంద్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ప్రస్తుతం చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్గా ఉన్న లక్ష్మణ్ జూన్ 31వ తేదీన పదవీ విరమణ పొందిన నేపథ్యంలో ఆయన స్థానంలో ఎస్.యోగానంద్ నారాయణపేట జిల్లా గారికి అదనంగా పూర్తి బాధ్యతలు అప్పగించారు.

# సిపిఎం పార్టీ శిక్షణ తరగతులను జయప్రదం చెయ్యండి

గంగాదేవి సైదులు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



ఈ నెల 9,10,11 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చెయ్యాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు పిలుపునిచ్చారు. బుధవారం రోజున చౌటుప్పల మండలంలోని చిన్న కొండూరు,పెద్ద కొండూరు, మందోల్లగూడెం,కుంట్ల గూడెం, పంతంగి,జై కేసారం,నేలపట్ల, ఎస్ లింగోటం,రెడ్డిబావి, ఆరెగూడెం,ధర్మోజి గూడెం, మల్కాపురం,కైతాపురం, తూప్రాంపేట,కొయ్యలగూడెం, అంకిరెడ్డిగూడెం గ్రామాలలోని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గం మండల కమిటీ సభ్యులు ప్రజాసంఘాల జిల్లా ఆఫీస్ బేరర్ శాఖ కార్యదర్శులను కలిసి ఆహ్వానాలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆధునిక కాలంలోను సమాజాన్ని తిరోగమనం వైపు తీసుకెళ్తాతుందని,ప్రపంచంలో ఎన్నో దేశాలు మన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని తమ రాజ్యాంగాలను రూపొందించుకున్నాయని, కాని మన దేశంలోని మతోన్మాద శక్తులు మన రాజ్యాంగం పై దాడులు చేస్తూ, దేశాన్ని అన్ని విధాల ఆదోగతి పాలు చేస్తున్నాయని విమర్శించ్చారు. పార్టీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలపై నిర్మితమైన చరిత్రను గుర్తుచేస్తూ, సమాజంలో దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజల హక్కులు,ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం సాగించే విధంగా అనేక అడ్డంకులను అదిగమిస్తూ, పార్టీని భలోపేతం దిశగా కార్యకర్తలను నిర్మాణపరంగా తయారు చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న జిల్లా క్లాసులను జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొజ్జ బాలయ్య చింతల సుదర్శన్ మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ చెరుకు లక్ష్మమ్మ కొంతం సుశీల మీసాల శీను షావుకారి రాజు కొన్నింటి జంగయ్య జెక్కిడి రమణారెడ్డి కంచర్ల రాజు చెరుకు రమేష్ చింతల మధు గంగాదేవి రాజు బాలగోని బాలరాజు కొంతం శ్రీనివాస్ రెడ్డి గుండ్ల మహేష్ కాసం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్రాబాద్ మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సు

మన్ననూరులో రైతుల సమస్యలు వినిపించిన అధికారులు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి కార్యక్రమంలో భాగంగా బుధవారం అమ్రాబాద్ మండలంలోని మన్ననూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పిఎస్సి సభ్యుడు,అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం భూభారతి కార్యక్రమాన్ని ప్రారంభించడం ద్వారా రైతుల భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తోంది. భూభారతి ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. సదస్సులో రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు, గ్రామస్థాయి నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రైతులు తమ భూముల సమస్యలను అధికారులు ముందుకు పెట్టారు. తహసీల్దార్ నేతృత్వంలోని అధికారులు రైతులు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, తగిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. "రైతులు ఎక్కడైనా భూ సమస్యలు ఉంటే, నేరుగా రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేయవచ్చు. ఈ సదస్సు ద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కరించబడతాయి," అని స్పష్టం చేశారు. సదస్సు సందర్భంగా రెవెన్యూ అధికారులు రైతులతో సమావేశమై పలు సమస్యలను పరిశీలించారు. సదస్సులో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ, "భూభారతి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తూ, రైతుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధవి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్,అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్,అమ్రాబాద్ తాసిల్దార్, పలువురు రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# కుమ్మరి వృత్తిని ఆదుకోవాలి.

ఎమ్మెల్సీ నెలికంటి సత్యం ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలోని తంగడుపల్లి గ్రామంలో కుమ్మరి వృత్తిదారులు చేస్తున్న కుండల పరిశ్రమని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుమ్మరులు మట్టి పరికరాలు తయారు చేసుకోవడానికి. ప్రభుత్వ సహకారం అందించాలని కుమ్మరి వృతి దారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి,కుండలు తయారు చేస్తున్న వృత్తిదారులకు100 కోట్లు కేటాయించి ఆదుకోవాలని కోరారు. మట్టి పరికరాలు తయారు చేస్తున్న కుమ్మరి వృత్తికి స్థలాలు లేవని ప్రతి గ్రామానికి రెండు ఎకరాల భూమి కేటాయించినట్లైతె కుండలు కాల్చుకోవడానికి వాముల నిర్మించుకొని షెడ్లు వేసుకుని చేసుకోవడానికి అవకాశం ఉంటుందని లబ్ధిదారులు తెలిపారు. పాటరి ట్రైనింగ్ సెంటర్లు పెట్టి గృహపకరణాలు తయారు చేసుకోవడానికి శిక్షణ ఇచ్చి ఈ కుటీర పరిశ్రమకు ప్రభుత్వ సహకారం అందించినట్లయితే కుమ్మరి వృత్తిదారులు యువకులు కూడా నేర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. చెరువులో ఉన్నటువంటి మట్టిని ప్రభుత్వమే అందించినట్లయితే బాగుంటుందని అన్నారు. భేషరతుగా మట్టి తీసుకొచ్చుకోవడానికి అవకాశం ఇవ్వాలని కుమ్మరులు కోరారు. వృత్తి పరికరాలుఅధునాతనమైనవి వచ్చినందునసబ్సిడీతో పరికరాలు అందించాలని,అదేవిధంగా మట్టి పరికరాలు తయారు చేస్తున్నకుమ్మరులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారి వెంట సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,రొండి నరసింహ, టంగుటూరి రాములు, ఎస్ ఏ రహమాన్,దాసరి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాసం నిరుద్యోగుల ఉపాధికి ఊతం పాండురంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



నిరుద్యోగ యువతకు ఊతం కాంగ్రెస్ ప్రభుత్వం అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం ఒక ప్రకటనలో..తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక పదేండ్లలో గత బీఆర్ఎస్ సర్కారు ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వలేదు అనిఏడాదికి ఒకటో.. రెండో ఇచ్చినా.. అందులో కొన్ని పేపర్‌లీక్స్‌తో వాయిదాపడుతూ వచ్చాయి. దీంతో ప్రత్యేక రాష్ట్రంలో నిరుద్యోగుల ఆశలు అడియాశలే అయ్యాయి. మరోవైపు నిరుద్యోగులకు ఉపాధి తోవ చూపేందుకు గత బీఆర్ఎస్ సర్కారుకార్పొరేషన్ రుణాలను కూడా ఇవ్వలేదు. అటు ఉద్యోగాలు లేక.. ఇటు ఉపాధి లేక నిరుద్యోగుల జీవితాలు నీరుగారిపోయాయి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కంకణం కట్టుకున్నది. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూనే.. మరోవైపు నిరుద్యోగులకు ఉపాధి తోవ చూపేందుకు రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనుకబడిన వర్గాల యువతకు ఆర్థిక సహాయం అందించాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకున్నది. గతానికి భిన్నం రూ. 50 వేల నుంచి రూ. 4లక్షల వరకు సాయం అందించేందుకు నిర్ణయించింది. నిరుద్యోగులపై భారం లేకుండా గతంలో ఉన్న సబ్సిడీని రివర్స్ చేసి.. 70 శాతం ప్రభుత్వం, 30 శాతం లబ్ధిదారుడు భరించేలా విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నది. రాజీవ్ యువ వికాసం పథకం కింద 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 8,000 కోట్లు కేటాయించింది. నిరుద్యోగులనుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. కాంగ్రెస్ కార్యకర్త అయినా సరే.. అర్హత ఉంటేనే సాయం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సాయంతో నిరుద్యోగ యువత తమ కాళ్లపై తాము నిలబడి అటు తన కుటుంబానికి, ఇటు రాష్ట్రానికి వెన్నుదన్నుగా నిలిచేలా తెలంగాణ కాంగ్రెస్ సర్కారు అడుగులు వేస్తున్నది. రాజీవ్ యువ వికాసం స్కీమ్‌తో 5 లక్షల మంది నిరుద్యోగు యువకులు వ్యాపారస్తులుగా మారితేరాష్ట్ర జీడీపీ కూడా గణనీయంగా పెరుగనతుందని ఆయన తెలియజేశారు

# ప్రవేట్ సైన్యంతో ఇథ నాల్ ఫ్యాక్టరీ నిర్మించాలనుకోవడం మూరత్వం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 4 (ప్రజా గొంతుక ):




జోగులాంబ గద్వాలజిల్లా, అల్లంపూర్ నియోజక వర్గం, రాజోలి మండలం, పెద్ద ధాన్వాడ గ్రామములో నిర్మిస్తున్న విష పూరిత ఇథనాల ఫ్యాక్టరీ ఆపాలని ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ ఇంచార్జి సంపత్ కుమార్ చొరవ తీసుకొని వెంటనే ప్రజలకు వ్యతిరేకంగా నిర్మించాలనుకున్న ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆపాలని అఖిలపక్ష కమిటీ కోరుతున్నది ఎక్కడో పట్టణాల్లో ప్రముఖుల దగ్గర ఉండే బౌన్సర్లని మారుమూల ప్రాంతమైన ఇతనాల్ ఫ్యాక్టరీ దగ్గరకు యాజమాన్యం ఎందుకు తీసుకువచ్చిందని ఇది ప్రజలపై దాడి చేయడానికి పూనుకోవడానికి ఈ రకమైన ప్రైవేట్ సైన్యాన్ని దించిందని ఒక ఘర్షణ వాతావరణాన్ని నెలకొల్పే విధంగా చేస్తున్నయాజమాన్యాన్ని ప్రైవేట్ సైన్యాన్ని వెంటనే అదుపులోకి తీసుకోవాలని అఖిలపక్ష కమిటీ కోరుతున్నది రాత్రికి రాత్రే మిషన్లను, కంటైనర్లను తీసుకువచ్చి ఒక యుద్ధ వాతావరణం కల్పించడం దానికి పోలీసులు వత్తాసు పలకడం సమంజసంగా లేదని పోలీసులు ప్రజలకు మద్దతునిస్తున్నారా యాజమాన్యానికి మద్దతుని స్తున్నారా గతంలో ప్రజా ప్రతిని ధులు ఈ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వ్యతిరేకించారని ముఖ్యంగా సంపత్ గతంలో జరిగిన దీక్షలను విరమిస్తూ ఫ్యాక్టరీ నిర్మించకుండగా తాను చూసుకుంటానని ఆ బాధ్యత తనదే అని ప్రజల కు హామీ ఇవ్వడం జరిగిందని ఈ హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నా%శీ%. ముఖ్యంగా రెవెన్యూ అధికారులు పదేపదే ప్రజల్ని ఒప్పించడానికి చేస్తున్న ప్రయత్నాల్ని విరమించుకొని ఈ ప్రాంతం నుండి విషపూరితమైన కర్మగారాన్ని ఎత్తివేయడానికి కృషి చేయాలని ఆ దిశగా అధికారుల ప్రయత్నాలు జరగకుండా ప్రజలపై ఒత్తిడితీసుకురావడంసమంజసంగా లేదని అఖిలపక్ష కమిటీ భావిస్తున్నది. వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకొని పనులను ఆపి వచ్చిన ప్రైవేటు సైన్యాన్ని బైండోవర్ చేసుకోవాలని జిల్లా ఎస్పీ జోక్యం చేసుకొని అక్కడికి వచ్చిన రౌడీలను బౌన్సర్లను వెంటనే వెనక్కి పంపాలని ప్రజల మద్దతు లేకుండా చేస్తున్న ఈ దుర్మార్గమైన చర్యను తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్రంలో లగచర్ల మిగతా ప్రాంతాల్లో ఇత్తనాలు ఫ్యాక్టరీలని విరమించుకున్నట్టే ఇక్కడ విరమించుకోవాలని కోరుతున్నాను ప్రజలు వందలాదిగా పనులు వదులుకొని బతుకుదెరువు వదులుకొని రోజుల తరబడి కావలి కాయడం నిరసన వ్యక్తం చేయడం ఏమిటని ఇకనైనా ప్రజల తరఫున ప్రభుత్వాలు పనిచేయాలని ధనవంతుల తరఫున పనిచేయటం మానుకోవాలని రాజకీయ మద్దతు లేకుండా యాజమాన్యం ఇంతటి దౌర్జన్యానికి ఒడిగట్టలేదని వెంటనే అక్కడ నిర్మాణాలని జరపకుండా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకోవాలని లేకపోతే ప్రజల తీవ్ర నిరసనని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం.

# గండీడ్ మండల నూతన తహశీల్దార్ ను సన్మానం చేసిన ప్రజాసంఘాల నాయకులు

గండీడ్ జూన్ 4 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్



గండీడ్ మండల నూతన తహశీల్దార్ ను కలిసి శాలువతో సన్మానం చేసిన మండల అంబేద్కర్ సంఘం మరియు ఎం ఆర్ పి ఎస్ కార్మిక సంఘం ఇతర ప్రజాసంఘాల నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మల్లికార్జున్ రావు మాట్లాడుతూ నా పరిధిలో ఎటువంటి సమస్యలు ఉన్న ప్రజలకు నేను అన్ని రకాలుగా సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో. గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం మరియు కళాకారుల సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నప్ప, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, గండీడ్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కామి వెంకట్ రాములు, వెన్న చేడ్ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గుర్రాల చెన్నయ్య, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాగయ పల్లి శంకర్, అధికార ప్రతినిధి కామి సంజీవులు ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కోట్యానాయక్, ఉపాధ్యక్షులు లక్కగల్ల నర్సింలు, చెలిమిల్ల బాలక్రిష్ణ, వడ్ల శ్రీనివాస్, కృష్ణంరాజు, మెట్టు మొగులయ్య, అయ్యి శ్రీనివాస్, లక్కగాళ్ల చంద్రశేఖర్, లింగాయ పల్లి గోపి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారులపై దాడి చేస్తే కఠిన చర్యలు తప్పవు


ప్రజా గొంతుక న్యూస్ జూన్ 4/ భద్రాద్రి కొత్తగూడెం



జిల్లాలోని జగ్గారం, గడ్డిగుట్ట, పాలవాగు గ్రామాల్లో అటవీ అధికారులపై జరిగిన దాడి ఘటనపై అధికారులు తీవ్రంగా స్పందించారు. ఈ మూడు గ్రామాల పరిసరాల్లో ఉన్న అటవీ భూమిలో ట్రెంచ్ తవ్వకాల పనులు జరుగుతుండగా, గ్రామస్తులు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లపై కర్రలు, రాళ్లతో దాడికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో, బుధవారం జగ్గారం గ్రామంలో అధికారులు, గ్రామస్తులు, మీడియా సమక్షంలో అటవీ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ భూముల ఆక్రమణ, దాడులపై అధికారుల ఆందోళనఎఫ్.డి.ఓ. కోటేశ్వరరావు మాట్లాడుతూ, ఈ మూడు గ్రామాలకు చెందిన సుమారు 1200 ఎకరాల అటవీ భూమిని ఇప్పటికే గ్రామస్తులు సాగు చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా, చుట్టుపక్కల ఉన్న అటవీ భూముల్లోని చెట్లను నరికి సాగు భూమిగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే అటవీ భూమి చుట్టూ ట్రెంచ్ తవ్వే కార్యక్రమాన్ని ప్రారంభించగా, గ్రామస్తులు తమ సిబ్బందిపై దాడి చేశారని ఆయన పేర్కొన్నారు. ట్రెంచ్ తవ్వకాలను అడ్డుకోవడమే కాకుండా, అధికారులపై దాడికి పాల్పడటం చట్టరీత్యా నేరమని కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఫారెస్ట్ అధికారులపై కర్రలు, రాళ్లు, కత్తులతో దాడి చేస్తే కఠిన శిక్షలు పడతాయని ఆయన హెచ్చరించారు.చట్టపరమైన చర్యల గురించి వివరణమరోసారి అధికారులపై దాడికి పాల్పడితే, ఆ భూములన్నీ అటవీ శాఖ ఆధీనంలోనే ఉన్నందున, ఫారెస్ట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని కోటేశ్వరరావు హెచ్చరించారు. అటవీ చట్టంలోని సెక్షన్ 21 (సి) 2 ప్రకారం అడవిలోకి అక్రమంగా చొరబడి అటవీ సంపదను పాడుచేస్తున్న వారిని అడవి నుండి పంపించేందుకు తమకు పూర్తి అధికారం ఉందని ఆయన తెలిపారు. అలాగే, సెక్షన్ 51 (సి) ప్రకారం అడవిలో నివసిస్తున్నా, అక్రమంగా ఇల్లు నిర్మించుకున్నా లేదా సాగు చేసి పంటలు పండిస్తున్నా వారికి నోటీసులు ఇచ్చి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్యూటీలో ఉన్న అధికారులపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన పునరుద్ఘాటించారు.పోలీసు, రెవెన్యూ అధికారుల స్పందనచుంచుపల్లి మండల తహశీల్దార్ పి.కృష్ణ మాట్లాడుతూ, అటవీ సంపదను ఎవరైనా కొల్లగొట్టినా లేదా ఫారెస్ట్ చుట్టూ ట్రెంచ్ తవ్వే సమయంలో అధికారులపై దాడికి పాల్పడినా వారిపై బైండోవర్ కేసులు పెట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.టూ టౌన్ సీఐ ప్రతాప్ మాట్లాడుతూ, డ్యూటీలో ఉన్న అధికారులపై దాడులు చేయవద్దని గ్రామస్తులకు సూచించారు. గ్రామస్తులకు ఏదైనా సమస్య ఉంటే ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో లేదా ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన కోరారు. మరోసారి దాడులకు పాల్పడితే చట్టరీత్యా శిక్షార్హులవుతారని, జైలు జీవితం అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో రామవరం ఫారెస్ట్ రేంజర్, సెక్షన్ అధికారులు, టూ టౌన్ ఎస్ఐ, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అటవీ సంపదను పరిరక్షించడంలో ప్రజల సహకారం ఎంతైనా అవసరమని, దాడులకు పాల్పడటం ద్వారా సమస్యలు పరిష్కారం కావని అధికారులు స్పష్టం చేశారు.

# దారా బాలరాజు సేవలు మరువలేనివి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



నిబద్ధత కలిగిన నాయకున్ని కోల్పోయాందారా బాలరాజు మృతి వ్యక్తిగతంగా తీరని లోటుసంతాప సభలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క మధిర మండలం ఆత్కూరు గ్రామంలో మధిర మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు సంతాప సభలో పాల్గొన్న డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ముందుగా దారా బాలరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం నందిని విక్రమార్క మాట్లాడుతూ దారా బాలరాజు మృతి వ్యక్తిగతంగా తీరని లోటని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేశారని నిబద్ధత కలిగిన నాయకున్ని కోల్పోయామని తెలిపారు దారా బాలరాజు చేసిన సేవలు మరువలేనివి అని ఎదైనా సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసేవాడిని అలాంటి నాయకుడు మన మధ్యన లేకపోవడం అత్యంత బాధాకరమైన విషయం అని తెలిపారు అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు దోబ్బాల సౌజన్య జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఓ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం మూతి సత్యనారాయణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు శివాలయం కమిటీ మాజీ చైర్మన్ పార్టీ బండ్ల సత్యంబాబు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవి కుమార్ రమణ నాయక్ వేల్పుల చెంచయ్య మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి పట్టణ బీసీల అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్ అనిల్ కుమార్ నెహ్రూ కరివేద సుధాకర్ ఎస్ నాగేశ్వరరావు సేవల అధ్యక్షులు బోడిపూడి గోపీనాథ్ ఆత్కూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఖమ్మంపాటి సత్యానందం మీనుగు చైతన్య మీణుగు వెంకటేశ్వర్లు అంకె వెంకటేశ్వర్లు కంచిపోగుల లాజరు నాగయ్య రవికుమార్ హైదర్ కోట డేవిడ్ పగిడిపల్లి డేవిడ్ పుట్టా పుల్లారావు పగిడిపల్లి రమణ వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని నివాళులు అర్పించారు.

# పదవ తరగతి 2004- 2005 బ్యాచ్ చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పదవ తరగతి 2004-2005 బ్యాచ్ 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ది 2025 బుధవారం నాడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యనభ్య సించిన పూర్వ విద్యార్థులు,విద్యార్థినిలు మిత్రులు సమావేశమై పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకుని ఒకరినొకరు ఆలింగనాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు.చిన్న నాటి సంఘటనలు అప్పటి ఆటలు పాటలు గుర్తుచేసుకుని మరలా విద్యార్థులలా మారిపోయి సంతోషంగా గడిపారు.విద్యనభ్యశించిన సందర్శించి వారు చదివిన గదులలో కూర్చిన పాత స్మృతులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. రోజు వారీ కార్యక్రమాలకు భిన్నంగా గడిపి అందరూ ఆత్మీయంగా సంతోషం గా తిరుగుప్రయాణమై నారు. ఈ కార్యక్రమానికి ఆద్యంతం తానై నిర్వహించిన పూర్వ విద్యార్థులు మిత్రులు ముదిగొండ సతీష్. చింతల. శీను.తంగళ్ళపల్లి లక్ష్మణచారి.ప్రముఖ కవి తంగళ్ళపల్లి శంకరాచారి.కొత్త సంపత్ ముత్యాల సతీష్ చల్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు పాఠశాలలతోనే సామాజిక న్యాయం

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు




తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ జిల్లాలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని చేపట్టిన "ప్రచార జాత" బుధవారం గుర్రంపూడ్ మండలానికి చేరుకోవడం జరిగింది. ఇట్టి ప్రచార జాత కు మండల సిపిఎం కార్యదర్శి కామేశ్వర్, సర్వయ్య ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్నా భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న రైతులను ఉద్దేశించి మండల తాహసీల్దార్, మండల అభివృద్ధి అధికారితో కలిసి ప్రభుత్వ పాఠశాలల యొక్క ఆవశ్యకతను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా గుర్రంపోడు మండల యుటిఎఫ్ అధ్యక్షులు కోదాటి మధుసూదన్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం పిల్లల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధించడంతోపాటు కంప్యూటర్ ఆధారిత బోధన, ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండా ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, రెండు జతల బట్టలు, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు కావున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపించి ఫీజుల భారం తగ్గించుకొని పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా డబ్బులు పొదుపు చేసుకోవాలని సూచించారు. మండలంలోని కొప్పోలు, పిట్టలగూడెం, చాంలేడు, గుర్రంపోడు, తేనెపల్లి, ములకలపల్లి, మక్కపల్లి, జూనూతల, తానేధర్ పల్లి గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి భూతం సైదులు, కె. వెంకన్న, సతీష్ రెడ్డి, శివ పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి పచ్చదనాన్ని పెంచండి అంటూ క్రై సంస్థ పిలుపు

ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటాలి : బీపీ నాయక్....


ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




బోనకల్ పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మనుషులకు ఈ భూమ్మీద మనుగడ అని బీపీ నాయక్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రముఖ ఎన్జీవో క్రై (చైల్డ్ రైట్స్ అండ్ యు) సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ సంరక్షణ మరియు పచ్చదనం గురించి ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు నాయక్ భరోసా వ్యవస్థాపకులు బీపీ నాయక్ పాల్గొన్నారు. అనంతరం పచ్చదనం పెంచడం కొరకు మరింత చొరవ తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ బాలబాలికల చేత మొక్కలు నాటడం కార్యక్రమం మరియు చెట్ల పెంపకం విత్తనాభివృద్ధి వంటి అంశాలను విద్యార్థులకు నేరుగా బోధించడం ద్వారా క్రై సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. మన భూమిని పచ్చగా స్వచ్ఛంగా ఉంచేందుకు కృషి చేద్దాం. చెట్లు నాటడం నీటిని ఆదా చేయడం ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం శుభ్రమైన శక్తిని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుదాం ప్రకృతిని సంరక్షించడం మనందరి బాధ్యత! రేపటి తరాలకు సురక్షితమైన ఆరోగ్యకరమైన భూమిని అందిద్దాం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్రై సంస్థ రాణి నిర్వాహకులు బాల బాలికలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివాహబంధంపవిత్రం వధూవరులను ఆశీర్వదించిన కార్మిక నేతలు

అమీర్‌పేట్ పద్మావతి ఫంక్షన్ హాల్‌లో వడ్డమోని నరేష్ సంధ్యల పెళ్లిలో పాల్గొన్న ఏఐటీయూసీ శంషాబాద్ మండల అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ శంషాబాద్, జూన్ 4 (ప్రజా గొంతుక):



అమీర్‌పేట్‌లోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించిన వడ్డమోని నరేష్, సంధ్యల వివాహ వేడుకకు పలువురు కార్మిక సంఘాల నాయకులు హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ శంషాబాద్ మండల అధ్యక్షుడు, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ సభ్యుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ"వివాహ బంధం అనేది జీవితంలో అత్యంత పవిత్రమైనది. నరేష్, సంధ్యలు పరస్పర ప్రేమతో, సౌహార్దంతో జీవించి, ఆనందంగా కుటుంబాన్ని నడిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఇలాంటి శుభ ఘడియలో కార్మిక సంఘం తరపున పాల్గొనడం గర్వంగా ఉంది" అని అన్నారు.వివాహ కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్, కన్నా రాజు, శ్రీను చారి తదితరులు పాల్గొని వధూవరులకు అభినందనలు తెలిపారు.వధూవరులు తమ వివాహ వేడుకలో పాల్గొన్న అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ గేట్ వద్ద విశ్వసనీయ సమాచారం ప్రకారం తెల్లవారుజామున 03:00గంటలకు పెట్రోలింగ్ వాహన సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తుండగా సుమారు 03:45 గంటలకు అశోక్ లేలాండ్ టీఎస్ 08 యుఎఫ్ 7771 వాహనం లో (5) పశువులు కనిపించాయని, ఆరా తీయగా.. వాటికి ఎలాంటి అనుమతి లేదని గుర్తించమన్నారు. అట్టి పశువులను జనగాం, నవాబ్ మార్కెట్ నుండి కొనుగోలు చేసి తుక్కుగూడ, హైదరాబాద్ కు తరలిస్తున్నట్టుగా నిందితులు తెలిపారన్నారు. పశువులను హైదరాబాద్ లోని జియాగుడ గోషాలకు తరలించమన్నారు. నిందితులు వాహన డ్రైవర్ 1. ఉమర్ (34), పహాడీ షరీఫ్, హైదరాబాద్, 2. ఎండి ముజాయిద్ (45), జె జె నగర్, సూర్యాపేట లకు చెందిన వారిగా గుర్తించి వారిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు.


## పాగి బాలస్వామి ని పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్న జవ్వాజి ఆనందరావు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





ఇటీవల హార్ట్ బైపాస్ సర్జరీ చేయించుకున్న మధిర ఆంధ్రాప్రభ న్యూస్ స్టాఫ్ రిపోర్టార్ పాగి బాలస్వామి ని జవ్వాజి ఆనందరావు వారి గృహానికి వెళ్లి పలకరించి వారి ఆరోగ్య పరిస్థితులు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి జన్మదినం కావడంతో వారికి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో వారితోపాటు మధిర నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి మండల నాయకుడు ఆవుల గురుబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన సమతా ప్రకాష్

నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్‌పేట్ గ్రామం ఆవుల చిన్న అంజయ్య గార్డెన్స్ లో యాదయ్య వెడ్స్ అనన్య వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోళ్లపడకల్ చేపాంగి ప్రవీణ్ ఇంద్రమ్మ కమిటీ చైర్మన్ మహేశ్వరం నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులుగదగుటి హరి కృష్ణ ముదిరాజ్ మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గొల్లూర్ రాజు ,మహేశ్వరం మండల్ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ పెంజర్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ ,చేపాంగి మలేష్ ,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్





తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంగళ వారం రోజులన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు 34 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెతులమీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రతి పేదవారికి నేను అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,జిల్లా కలెక్టర్ హనుమంత రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి,మాజీ జెడ్పిటీసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి,సురుగు శ్రీనివాస్,బొమ్మ మైసయ్య,పన్నాల రాజురెడ్డి,రాసాల జంగయ్య,ఆదిమూలం శ్రీను,సాయి,చారి,మైసయ్య తదితరులు పాల్గొన్నారు.




## సింగిడి సిరులు కవితల సంపుటి ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

నల్లమల అడవి ప్రాంతంలోని మన్ననూర్ గ్రామంలో "సింగిడి సిరులు" వచన కవితల సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పుస్తకాన్ని పిఎసి మెంబర్,ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆవిష్కరించారు. "సింగిడి సిరులు" కవితా సంపుటిని డాక్టర్ కె. కృష్ణ గోపాల్ రచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ, "నల్లమల అడవి ప్రాంతంలో పుట్టినవారికి మేధాశక్తి అపారం. కానీ ఆ ప్రతిభను ప్రోత్సహించిన వారికే గుర్తింపు లభిస్తుంది. డాక్టర్ కృష్ణ గోపాల్ రచించిన ఈ కవితా సంపుటి అన్ని వర్గాల పాఠకులకు ఆమోదయోగ్యంగా ఉంటుంది. పాఠకులు చదివి ఆయనకు ఆశీర్వచనాలు అందిస్తారని ఆశిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ మాధవి, తహసిల్దార్ శైలేంద్ర కుమార్, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, కో-ఆప్షన్ మెంబర్ రహీం, ఇతర కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రముఖులు, పలువురు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి భారత ప్రధాని నరేంద్రమోదీ

మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తున్న మోది ప్రభుత్వం.
మండల బీజేపీ అధ్యక్షులు గుడాల వెంకటేష్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

భారత ప్రధాని నరేంద్రమోదీ నిరుపేదలకు ఒకేసారి రేషన్ బియ్యం 3 నెలలకు ఇవ్వడం అభినందనియమని బీజేపీ కుల్కచర్ల మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కరోనా కష్టకాలం నుండి మన తెలంగాణ రాష్ట్రంలో నిరు పేదలకు ఉచిత రేషన్ బియ్యం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద పేదలకు జూన్ నెలలో ఒకేసారి 3 నెలల ఉచిత రేషన్ బియ్యం పంపిణీ వలన పేదలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీకి కుల్కచర్ల మండల భారతీయ జనతా పార్టీ పక్షాన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా జూన్ లోనే మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేయడం ఒక మోదీ ప్రభుత్వనీకె సాధ్యమని అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసేది పేద ప్రజల ఆకలి తీర్చేది కేంద్ర ప్రభుత్వమే. పేద ప్రజలకు ఇబ్బంది కలగకూడదని రాబోయే వర్షకాలం దృష్టిలో పెట్టుకొని మూడు నెలల కు ఒకేసారి సరిపడే రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న మోదీ ప్రభుత్వానికి మరొకసారి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షాలు వరదల వచ్చే అవకాశాలు ఉన్నందున బియ్యం రవాణా శాఖలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉండడంతో జూన్,జూలై,ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యం కోటను ఈ మాసంలోనే పేదలకు జూన్ ఒకటి నుంచి 30వ తేదీ వరకు పంపిణీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భారతదేశంలోనే చిట్టచివరి గ్రామాన్ని సైతం అభివృద్ధి చేసేది పేద ప్రజల ఆకలి తీర్చే మోది,కేంద్ర ప్రభుత్వమేనని కొనియాడారు. రేషన్ బియ్యం ఒకేసారి ఉచితంగా పంపిణీ చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ఇట్టి అవకాశాన్ని రేషన్ కార్డులు కలిగిన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరడం జరిగింది.




## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి నోటీసులు జారీచేయడం బాధాకరం

పరిగి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు విక్కి నాయక్
ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)

తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేలా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడం బాధాకరమని పరిగి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు విక్కి నాయక్ అన్నారు. పదేళ్ల పాలనలో అవినీతికి తావు లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్‌దేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా కేసిఆర్‌కు నోటీసులు జారీ చేసిందని, ఈ కేసు నుంచి కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటికి వస్తారన్నారు. మరోవైపు కాంగ్రెస్, బీజేపీలలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు విక్కి నాయక్ మండిపడ్డారు. ఎవరెన్ని లీకులు ఇచ్చినా బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని, ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై అడ్డగోలుగా మాట్లాడడం సరికాదని, పార్టీ పైన దుష్ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల బడే బాయ్ చోటే బాయ్‌లను ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రశ్నిస్తామని అన్నారు. తెలంగాణ ప్రజలందరూ కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ ప్రకటన ద్వారా తెలిపారు.




## ఇల్లు కల కాదు... నిజంచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నర్కుడలో 85 మందికి ఇళ్లకు భూమిపూజ, ధృవీకరణ పత్రాల పంపిణీ % పేదల కళ్లలో ఆనందం: ఎమ్మెల్యే ప్రకాష్ శంషాబాద్, జూన్ 4 (ప్రజా గొంతుక ప్రతినిధి):

సొంత గృహం కలగానే మిగలకుండా%ౌ% ప్రతి పేద కుటుంబానికి ఆ కలను నిజం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ధైర్యంగా అడుగులు వేస్తోందని శాసనసభ్యుడు ప్రకాష్ అన్నారు. శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద 85 మందికి గృహ నిర్మాణాలకు భూమిపూజ చేసి, ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"ఇల్లు అనేది ఒక పేదవాడి జీవితంలో అతి కీలకమైన అవసరం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కళ్లల్లో నిజమైన ఆనందాన్ని చూశాం. రూ. 5 లక్షల విలువైన ప్రభుత్వం సహాయంతో ఇచ్చే ఇల్లు నిర్మాణం%ౌ% ఇదొక చారిత్రక నిర్ణయం. ఇది కేవలం పథకం కాదు, ఇది పేద కుటుంబాలకు భరోసా," అని పేర్కొన్నారు. అలాగే ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగిందని తెలిపారు. "నిజంగా అర్హులైనవారికే ఇళ్లు మంజూరయ్యాయి. ప్రజలు ప్రభుత్వం పట్ల నమ్మకంతో ముందుకు రావాలి. ప్రతి లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సమర్థవంతంగా,ఉపయోగించుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ"ఇప్పటివరకు సొంతింటి కలే... ఇకముందు ఆ కలలోనే జీవితం సాగనుంది. ప్రభుత్వం మనల్ని గుర్తించిందన్న అనుభూతి మాటల్లో చెప్పలేము" అని చెప్పారు.



## బిజెపి మండల కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూన్ 04 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బుధవారం బిజెపి మండల కమిటీని మండలం అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు మండల ఉపాధ్యక్షులుగా పోల్ మహేందర్, రేణుకుంట్ల చిరంజీవి, కోమటి రాజశేఖర్, లావుడియా జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శులుగా మామిడి విజయ్, భూతం తిరుపతి, కార్యదర్శులుగా మేకల సుమన్, కొంగర భారతి, వంగరి శివశంకర్, జున్నుతుల జీవన్ రెడ్డి, కోశాధికారిగా కుక్కల మహేష్ పేర్లను ప్రకటించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు ఎన్నుకోబడిన ఈ కమిటీ సభ్యులు భారతీయ జనతా పార్టీ యొక్క భావజాలాన్ని మండలంలో విస్తరింప చేస్తారని రేపు రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు కొరకు కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు తదితరులు పాల్గొన్నారు.



# మధిర జి జె సి గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకి తరలిరండి!

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





ది. 08-06-2025 వ తేది ఆదివారం మధిరలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఆవరణలో జరిగే గోల్డెన్ జూబ్లీ స్వర్ణోత్సవాలకు పూర్వ విద్యార్థులంతా కూడా అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు మరియు ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి గత 55 సంవత్సరాలుగా మధిర జూనియర్ కళాశాలలో చదువుకొని ఎన్నో అత్యున్నత పదవులలో ఉన్నవారు పాల్గొంటున్నారు. దేశ నలమూలల మరియు విదేశాలలో అత్యున్నత స్థానాలకి ఎదిగి స్థిరపడిన పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవటం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరూ ఆరోజు ఈ సమావేశానికి హాజరై తమ తమ స్నేహితులని కలుసుకొని పూర్వస్మృతులను నెమరు వేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఉత్సవాల నిర్వహణ కమిటీ కోరటం జరిగింది.

# నేడు పంతంగి లో "రైతు ముంగిట్లోశాస్త్రవేత్తలుకార్యక్రమం

- మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, పంతంగి గ్రామంలోని రైతు వేదిక వద్ద ఉదయం 9 గంటలకు మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన నేడు "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు పత్రికకు ఇచ్చిన ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతుల పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మోదీ పాలన ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

శంషాబాద్‌లో బీజేపీ వర్క్‌షాప్ రాష్ట్ర, జిల్లా నేతలతో సమావేశం

శంషాబాద్, జూన్ 4 (ప్రజా గొంతుక ప్రతినిధి):




రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యకర్తలకు మార్గదర్శకంగా పనిచేసే కార్యశాల (వర్క్‌షాప్) మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథులుగా రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ అభయ్ పాటిల్, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ప్రేమేందర్ రెడ్డి, జిల్లా ప్రభారి అశోక్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పట్టుదల, విశ్వాసం, పటిమతో దేశాన్ని ముందుకు నడిపించిన మోదీ పాలనకు ఈ నెలతో 11 ఏళ్లు పూర్తి అయ్యాయి. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పథకాలు దేశంలోని ప్రతి పౌరుని జీవితానికి తోడ్పడ్డాయి. ఈ విజయాలను ప్రజల మద్దతుగా మార్చే బాధ్యత ప్రతి కార్యకర్తపైనా ఉంది," అని చెప్పారు. "బూత్ స్థాయి వరకు మోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలి. ప్రజలకు నేరుగా మోదీ గవర్నెన్స్‌ను పరిచయం చేయడమే ఎన్నికల విజయానికి మార్గం," అని నాయకులు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల, మున్సిపల్, కార్పొరేషన్ స్థాయి అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మోదీ గవర్నెన్స్‌పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లు, చర్చలు, బూత్ వారీ కార్యాచరణపై సమీక్షలు నిర్వహించాయి.

# పద్మజా రెడ్డికి ఘన సత్కారం: "మన నింగి-నేల మేము సైతం" కమిటీ ఆధ్వర్యంలో సత్కార, వీడ్కోలు కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, "మన నింగి-నేల మేము సైతం" కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యురాలు పద్మజా రెడ్డిని ఘనంగా సత్కరించారు. పద్మజా రెడ్డి ఎన్నో సంవత్సరాలుగా వివిధ సామాజిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ, ఎల్లప్పుడూ "మీకు అండగా ఉంటాను" అంటూ సానుకూలతతో ముందుంటూ, తన సేవలను అంకితం చేశారు. సమాజంలో సేవా కార్యకలాపాలకు ప్రోత్సాహాన్ని అందిస్తూ, వ్యక్తిగత సహకారం, ప్రేరణను అందించడంలో పద్మజా రెడ్డి విశేష పాత్ర పోషిస్తున్నారు. ఇందుకు గుర్తుగా, జూన్ 2న హైదరాబాద్‌లోని ఒక ప్రత్యేక సమావేశంలో, కమిటీ సభ్యులు ఆమెకు ఘన సత్కారం అందించారు. గత ఏప్రిల్ 30న నిర్వహించబడిన "శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డ్స్" కార్యక్రమంలో పద్మజా రెడ్డి ప్రత్యేక సహకారం అందించి, ఫంక్షన్ విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో, ఆమె చేసిన సహకారాన్ని గుర్తు చేసుకుని, కమిటీ సభ్యులు ఈ సత్కారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ జాక్ చైర్మన్ దరువు అంజన్న మాట్లాడుతూ, "పద్మజా రెడ్డి అందించిన సహకారం, స్ఫూర్తి మా కమిటీకి మార్గదర్శకంగా నిలిచింది. ఆమె సేవా కార్యక్రమాల పట్ల చూపే సంకల్పం అందరికీ ఆదర్శప్రాయంగా ఉంటుంది," అని ప్రశంసించారు. అంతేకాక, పద్మజా రెడ్డి జూన్ 3న అమెరికా పర్యటనకు వెళ్ళనున్న సందర్భంలో, కమిటీ ప్రత్యేకంగా వీడ్కోలు కార్యక్రమాన్ని కూడా నిర్వహించింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, ఇతర అతిథులు పద్మజా రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలు పద్మజా రెడ్డి చేసిన సేవలకు, అందించిన స్ఫూర్తికి ప్రతిఫలంగా, కమిటీ తరఫున ప్రత్యేకంగా చేపట్టినవి. సంఘంలోని సభ్యులు ఈ కార్యక్రమాల ద్వారా ఒకతాటిపైకి చేరి, సామాజిక సేవలో భాగస్వాములై ఉండటం ద్వారా సంఘం ధ్యేయాన్ని మరింతగా ఉద్ధరించారని వారు తెలిపారు. కార్యక్రమానికి కమిటీ సెక్రటరీ అరుణ బంగారు, గౌరవ అధ్యక్షురాలు అనురాధ గౌడ్, కమిటీ సభ్యులు దశరథ్, తదితరులు హాజరై, పద్మజా రెడ్డి సేవలను స్మరించుకుంటూ, పుష్పగుచ్ఛం, శాలువాతో ఆమెను సత్కరించారు.



# తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బేరి రామచందర్ యాదవ్

బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్

ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ,మారబోయిన అనిల్ కుమార్ యాదవ్,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని సమస్యలను పరిష్కరించే మహా నాయకుడు తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బేరి రామచందర్ యాదవ్ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. వికారాబాద్ జిల్లాలో ప్రతినిత్యం ప్రజల కష్టనష్టాలలో పాలుపంచుకుంటూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న గొప్ప నాయకుడు గడ్డం ప్రసాద్ అన్న గారు, వారు మునుముందు మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ వారికి మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధి ముఖ్యంగా మొయినాబాద్ నుండి వికారాబాద్ వరకు రహదారి చాలా అద్వానంగా ఉంది. మరి మీ హయాంలో గ్రామాలకు వెళ్లే రహదారులు మరియు ఆలూరు దగ్గర జరిగిన సంఘటన కూడా మీకు తెలిసిందే. మీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కచ్చితంగా ఈ రహదారిని త్వరగా నిర్మాణం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జంగయ్య యాదవ్, మరియు చాలామంది అభిమానులు ప్రజా ప్రతినిధులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.




# లారీని ఢీకొట్టిన బస్సు... ఇద్దరు మృతి...

- విజయవాడ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం
- ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన ట్రావెల్ బస్సు- బస్సు డ్రైవర్, ఒక ప్రయాణికురాలు మృతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

లారీని ఢీకొట్టిన బస్సు సంఘటనలో ఇద్దరు మృతి చెందిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం ఖైతపురం వద్ద విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకున్నది. చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 3న మంగళవారం ఎన్ఎల్ 01బి2309 నెంబర్ గల శివాంజలి ట్రావెల్స్ బస్సు సుమారు రాత్రి 8:30 గంటల సమయంలో కందుకూరు నుండి బయలుదేరి విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్లే రోడ్డుపై చౌటుప్పల్ మండలం ఖైతపురం వద్ద ఈనెల 4న బుధవారం తెల్లవారుజామున సుమారు 4:30 గంటలకు రోడ్డుమీద ఎటువంటి సిగ్నల్ ఇవ్వకుండా ఎంఎల్ 01ఏజి 9719 నెంబర్ గల లారీ డ్రైవర్ లారీని ఆపి ఉంచడం వలన బస్సు డ్రైవర్ మెడబాలి కొండలరావు(41), తన బస్సు కంట్రోల్ గాక ఆగి ఉన్న లారీని వెనుక నుండి ఢీ కొట్టడంతో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమై బస్సు డ్రైవర్ తో పాటు, దెందబోయిన గోవిందమ్మ (47) అనే మహిళా ప్రయాణికురాలు మరణించినట్లు సిఐ తెలిపారు. మృతురాలు ప్రకాశం జిల్లా కు చెందినట్లు గుర్తించామన్నారు. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్నటువంటి 18 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు దెందబోయిన మహేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

# నిరుద్యోగులకు ఉపాధి రాజీవ్ యువవికాసం

కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కంకణం కట్టుకున్నది. పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్.

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఊతం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక పదేండ్లలో గత బీఆర్ఎస్ సర్కారు ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వలేదని,ఏడాదికి ఒకటో రెండో ఇచ్చినా అందులో కొన్ని పేపర్‌లీక్స్‌తో వాయిదాపడుతూ వచ్చాయని హెద్దేవా చేశారు. దీంతో ప్రత్యేక రాష్ట్రంలో నిరుద్యోగుల ఆశలు అడియాశలే అయ్యాయని తెలిపారు. మరోవైపు నిరుద్యోగులకు ఉపాధి తోవ చూపేందుకు గత బీఆర్ఎస్ సర్కారు కార్పొరేషన్ రుణాలను కూడా ఇవ్వలేదు. అటు ఉద్యోగాలు లేక ఇటు ఉపాధి లేక నిరుద్యోగుల జీవితాలు నీరుగారిపోయాయని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కంకణం కట్టుకున్నది. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూనే.. మరోవైపు నిరుద్యోగులకు ఉపాధి తోవ చూపేందుకు రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ,ఇతర వెనుకబడిన వర్గాల యువతకు ఆర్థిక సహాయం అందించాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకున్నదని కొనియాడారు. గతానికి భిన్నం రూ. 50 వేల నుంచి రూ. 4లక్షల వరకు సాయం అందించేందుకు నిర్ణయించింది. నిరుద్యోగులపై భారం లేకుండా గతంలో ఉన్న సబ్సిడీని రివర్స్ చేసి 70 శాతం ప్రభుత్వం,30 శాతం లబ్ధిదారుడు భరించేలా విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 8,000 కోట్లు కేటాయించింది. నిరుద్యోగులనుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. కాంగ్రెస్ కార్యకర్త అయినా సరే.. అర్హత ఉంటేనే సాయం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సాయంతో నిరుద్యోగ యువత తమ కాళ్లపై తాము నిలబడి అటు తన కుటంబానికి,ఇటు రాష్ట్రానికి వెన్నుదన్నుగా నిలిచేలా తెలంగాణ కాంగ్రెస్ సర్కారు అడుగులు వేస్తున్నది. రాజీవ్ యువ వికాసం స్కీమ్‌తో 5 లక్షల మంది నిరుద్యోగు యువకులు వ్యాపారస్తులుగా మారితే రాష్ట్ర జీడీపీ కూడా గణనీయంగా పెరుగనతుందని అన్నారు.

# స్టేడియం వద్ద మృత్యువాత తీవ్ర విచారం ఎంపీ రవిచంద్ర వ్యక్తం చేశారు

ప్రజా గొంతుక/ హైదరాబాద్ /జూన్ /4



బెంగుళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద చోటు చేసుకున్న ప్రమాదంలో 11మంది తమ నిండు ప్రాణాలు కోల్పోవడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఐపీఎల్ ఫైనల్ మ్యాచులో రాయల్ ఛాలెంజ్ బెంగుళూరు (ఆర్సీబీ)జట్టు విజయం సాధించిన సందర్భంగా ర్యాలీ తీస్తుండగా తొక్కిసలాట చోటు చేసుకోవడం,భద్రతా సిబ్బంది క్రికెట్ అభిమానులను అదుపు చేయలేకపోవడంతో 11మంది మృత్యువాత పడడం దురదృష్టకరమని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ తొక్కిసలాటలో గాయపడిన వారికి సత్వరమే మరింత మెరుగైన వైద్య సేవలందించాల్సిన అవసరం ఉందన్నారు. మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర తీవ్ర సంతాపంతో పాటు ప్రగాఢ సానుభూతి తెలిపారు, వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

ప్రజా గొంతుక

గురువారం 05 జూన్ 2025

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

## దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు మామిడి సోమయ్య డిమాండ్




ప్రజా గొంతుక జనగామ, జూన్ 04జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా..జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు.ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ,సమస్యల పై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం జనగామలోని పూసల భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగామామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం



చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందని, ఏం మేలు చేశారని సంబరాలు జరుపుకుంటున్నారని ప్రశ్నించారు. చెట్టుపేరుచెప్పికాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇత ప్రభుత్వం నుంచి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మాసాల్లో అన్ని జిల్లా మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టులసమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు.విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జనగాం జిల్లా మహాసభలు త్వరలో విజయవంతంగా జరపాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు నీల నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు నవీన్ చారి, కృష్ణమూర్తి, కరుణాకర్, పరశురాములు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు నూతనంగా ఫెడరేషన్ సభ్యత్వం తీసుకున్నారు.సన్నాహక కమిటీ ఏర్పాటుతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జనగామ జిల్లా సన్నాహక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో తొమ్మిది మంది సభ్యులున్నారు.నీల నరేష్ బాబు(మెట్రో),గూడూరు లెనిన్(ప్రజాజ్యోతి),చింతకింద కృష్ణమూర్తి (వరంగల్ వాయిస్),బొడ్డు రంజిత్(జనంసాక్షి),గూడూరు కరుణాకర్ (తెలంగాణ ముచ్చట్లు),కందుల నర్సింగరావు (జనం), వేముల నర్సింగం(జ్యోతి),కుచన సుప్రీం(టీ ఛానెల్), గోవర్ధన్ (దిశ) తదితరులు సన్నాహక కమిటీలో ఉన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు పూర్తి చేసి జిల్లా మహాసభ జరపాలని సమావేశం తీర్మానించింది.



## పేదింటి ఆడబిడ్డ వివాహానికి
## పుస్తె మట్టెలు అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట చేర్యాల మండలం, ముస్త్యాల గ్రామానికి చెందినకళ్యాణం నర్సవ్వ బాల్ నర్సయ్య కుమార్తె రేణుక వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్,వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డిలు పుస్తె మట్టెలను వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి మరియు నూకల నర్సిరెడ్డి ,శివరాత్రి మహేష్ చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. ఈ పేదింటి కూతురి వివాహానికి వారి ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్న వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ వారికి పుస్తె మట్టలను కానుకగా చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలోని వారి ఇంటి వద్దకు వెళ్ళి కుటుంబ సభ్యుల సమక్షంలో కానుకగాఇవ్వడంజరిగింది.అనంతరం వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సహాయం అడగగానే వెంటనే స్పందించి పుస్తే మట్టెలు అందించి సహకారం అందించినందుకు ఎంతో సంతోషాన్ని వ్యక్తంచేస్తూ ఫౌండేషన్ సభ్యులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలుతెలియజేసుకుంటున్నాం అని తెలిపారు.




## భూభారతిలోనైనా సమస్యను పరిష్కరించాలి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బండ నాగారం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులో, తన సమస్యను పరిష్కరించాలంటూ భూభారతి కార్యక్రమానికి వచ్చిన రెవెన్యూ సిబ్బందికి గ్రామానికి చెందిన చల్ల నర్సిరెడ్డి,దరఖాస్తు చేసుకున్నాడు ,అనంతరం వారు మాట్లాడుతూ, మా తండ్రిగారైన సిద్ధి మల్లారెడ్డి, ద్వారా సంక్రమించిన భూమిలో మేమే మా తాతల నాటి నుండి కబ్జాల ఉండి సాగు చేసుకుంటున్నామని పట్టాలో మాత్రం వేరే వారి పేర్లు నమోదు అవుతున్నాయని, అధికారులు పరిశీలించి తమకు న్యాయం చేయాలని, చల్ల నర్సిరెడ్డి, తనయుడు చల్ల సుధాకర్ రెడ్డి అధికారులకు దరఖాస్తును అందించారు.



## కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

ప్రజా గొంతుక బచ్చన్నపేట ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్విఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. అధైర్య పడవద్దు అండగా వారు ఉంటారని భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాయకులు జిల్లా సందీప్,యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్,నీల రమేష్,నల్ల మహేందర్,అఖిల్ మాల, ఉన్నారు...

## పెండ్లికి కనుక అందుచేత..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం ,కొన్నే గ్రామానికి చెందిన చెక్క కల కనకయ్య కూతురు శిరీష శ్రీకాంత్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా 5000ఐదు వేల రూపాయలు కానుకగా కోడూరుశివకుమార్ గౌడ్ అందించారు. వివాహానికి హాజరైన వారిలో కురాము కనకయ్య యాట సత్తయ్య చెవిటి శ్రీకాంత్ ఉప్పరి రఘుపతి పసుల విట్టల్ ఖురాము రాములు యాట శ్రీనివాస్ చిలుక నరసయ్య పెరుమాండ్ల ఆనందం తదితరులు పాల్గొన్నారు.